PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శుక్రవారం 13-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 191 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## 16.9కోట్ల చేనేత రుణమాఫీ నిధులు విడుదలకై వినతి



**నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో మిగిలిపోయిన చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు 16.9 లక్షల కోట్ల రూపాయలు రేపే విడుదల చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు**

చేనేత సమస్యలైన రుణమాఫీ నేతన్న భరోసా నిధులు, ప్రభుత్వ వాటా నిధులను విడుదల చేయాలని వ్యవసాయ చేనేత శాఖామాత్యులు తుమ్మలను అఖిల భారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మరపు మురళి మరియు అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ల ఆధ్వర్యంలో సెక్రటేరియట్లో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కరీంనగర్ డంపింగ్ యార్డు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిన చెత్త కుప్పలు - త్వరలో తరలింపు ప్రక్రియ ప్రారంభం

కరీంనగర్ పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న డంపింగ్ యార్డును రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పరిశీలించారు. డంపింగ్ యార్డు వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి తెలిపారు. ఇటీవల చొప్పదండి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ ప్రజలకు హామీ ఇస్తూ డంపింగ్ యార్డును శాశ్వతంగా తరలిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే.



## దేశాన్ని 'ఆత్మనిర్భర్'గా మార్చడానికి అవిశ్రాంత బీజేపీ-ఎన్డీఏ కృషి

- అక్కడి ఘటనపై కాంగ్రెస్ నేతలు రీల్స్ చేస్తారన్న ప్రధాని కొచ్చి రిఫైనరీలో 5 వేల 500 కోట్లతో నిర్మించే పాలీప్రొఫైలిన్ యూనిట్కు శంకుస్థాపన
- దేశాన్ని విదేశాలపై ఎక్కువగా ఆధారపడేలా చేసి ఆనందించారు దేశంలో జరగుతున్న అభివృద్ధి గురించి వారికి తెలియదని విమర్శలు
- కేరళలో పర్యటిస్తోన్న ప్రధాని మోడీ కాలుష్యాన్ని నియంత్రించాలి



## గ్యాస్ సిలిండర్లకు ఇబ్బందిలేదు

దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ల కొరతపై నెలకొన్న మోడీ సర్కార్ ఆందోళనలకు మోదీ సర్కార్ తెరదించింది. వినియోగదారులకు కీలక ప్రకటన ఊరటనిచ్చేలా కీలక ప్రకటన విడుదల చేసింది కేంద్ర ప్రభుత్వం. గ్యాస్ బుక్ చేసిన రెండున్నర రోజుల్లోనే సిలిండర్ డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది.



## మానవత్వంతో వెలుగుమట్ల పేదలకు న్యాయం

- కొన్ని ముఠాలు మోసం చేశాయి: మంత్రి తుమ్మల
- పదేళ్లు అధికారంలో ఉండి కూడా..: మంత్రి పొంగులేటి
- "పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు.
- అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదు ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది.



కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. "వెలుగుమట్ల భూముల విషయంలో కొందరు మొసలి కన్నీరు కార్చారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు ఇంటి పట్టాలు ఎందుకు ఇవ్వలేదు? పేదల పట్ల జాలి ఉంటే వారికి సాయం ఎందుకు చేయలేదు. మళ్లీ అధికారంలోకి వస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన ప్రజా ప్రభుత్వం మాది. వెలుగుమట్లలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే సదుపాయాలు పూర్తి చేస్తాం" అని పొంగులేటి అన్నారు

## పార్టీ ఫిరాయింపులకు ప్రయోగశాలగా తెలంగాణ



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ విమర్శించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ పేరుతో కాలం వెళ్లబుచ్చి.. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా క్లీన్‌చిట్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. తెలంగాణను పార్టీ ఫిరాయింపులకు ఒక ప్రయోగశాలగా తయారు చేశారన్నారు. స్వయంగా కండువాలు కప్పిన సీఎం ఇప్పుడు నోరు మెదపకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు."నైతిక విలువలకు, ప్రజా తీర్పునకు గౌరవం ఇచ్చే పార్టీ భాజపా. ఒక్క సీటుతో ప్రభుత్వాన్ని కోల్పోతామని తెలిసి కూడా ఫిరాయింపులను అప్పటి ప్రధాని వాజ్‌పేయీ ప్రోత్సహించలేదు. ఎప్పుడూ రాజ్యాంగాన్ని కాపాడాలని చెప్పే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన చర్యకు జవాబు చెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన స్పీకర్.. మచ్చ తెచ్చేలా వ్యవహరించారు. తెలంగాణలో అంబేడ్కర్ రాజ్యాంగం కాదు.. రేవంత్‌రెడ్డి రాజ్యాంగం అమలవుతోంది. పార్లమెంటులో రాహుల్ గాంధీ నీతులు చెప్తారు,

## గ్యాస్ బుకింగ్ పేరుతో మోసాలు.. జాగ్రత్త!

పశ్చిమాసియాలో కొనసాగుతోన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఉందన్న ఆందోళనను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. గ్యాస్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో వెతికే అమాయకులే లక్ష్యంగా కొత్త తరహా మోసాలకు తెరతీశారు. తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామని, అదనపు సిలిండర్లు ఇస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రకటనలు ఇస్తూ బురిడీ కొట్టిస్తున్నారని, వీటిపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. వాట్సప్, ఎస్సెమ్మెస్‌ల ద్వారా ఫేక్ వెబ్‌సైట్ లింక్‌లను పంపిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.

## నేను ఎప్పుడు అనుకుంటే అప్పుడే యుద్ధం ముగుస్తుంది

- ఇరాన్‌పై యుద్ధానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్



ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అన్ని లక్ష్యాలను ఛేదించామని, ఇంకేమీ మిగల్లేదని అన్నారు. ఓ వార్తా సంస్థకు టెలిఫోన్ ఇంటర్వ్యూ ఇచ్చిన అధ్యక్షుడు ట్రంప్.. తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడు యుద్ధం ముగుస్తుందన్నారు. "ఇరాన్‌లో భీకర యుద్ధం కొనసాగుతోంది. ఒకటి, రెండు మినహా.. అక్కడ పెద్దగా లక్ష్యాలేమి మిగల్లేదు. అమెరికా సేనలు ఊహించిన దానికన్నా ఎక్కువ విధ్వంసం సృష్టించాయి. మా ప్రణాళిక కన్నా చాలా ముందున్నాం. ఆరు వారాల్లో సృష్టిస్తామనుకున్న విధ్వంసాన్ని ముందుగానే చేశాం" అని ట్రంప్ పేర్కొన్నారు

# సంపాదకీయం

## విదేశాంగ నీతిలో తప్పటడుగులు..

మేము నిటారుగా నిల్చుంటాం. ఎవరిముందూ తలవంచం. మా మిత్రులందరికీ స్నేహహస్తం అందుబాటులో ఉంటుంది. మా వ్యవహారాల్లో ఎవరి జోక్యాన్ని సహించం'. 1982లో నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్య ఇది. భారత్‌ను అమెరికా శిబిరంలో చేరాలని ప్రెసిడెంట్ రీగన్ చేసిన ప్రతిపాదనకు ఇందిర నిష్కర్షగా చెప్పిన సమాధానం అది. ఆమె ఈ మాటల్ని ఎక్కడో అనలేదు. తన అమెరికా పర్యటనలో, సాక్షాత్తు రోనాల్డ్ రీగన్ సమక్షంలోనే అమెరికా, రష్యాల మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధంలో-- తాము ఎవరి పక్షమూ వహించబోమని, దౌత్యపరంగా తమది తటస్థ వైఖరి అని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు ఇందిర.దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకొని, అటల్ బిహారీ వాజపేయి వరకు, మధ్యలో దేశ ప్రధానులుగా కాంగ్రెస్ పార్టీ వారున్నా, కాంగ్రెసేతర పార్టీలకు చెందిన వారెవరున్నా.. భారతదేశ విదేశాంగ విధానం సుదృఢంగా అలీన విధానం (నాన్ అలైన్డ్) గానే కొనసాగింది. నిజానికి ఆనాటి భారత్ నేటి మాదిరిగానే ప్రబల ఆర్థికశక్తిగా లేదు. పేదరికం, అవిద్య, నిరుద్యోగం వంటి ఎన్నో సామాజిక, ఆర్థిక రుగ్మతలతో దేశం సతమతమవుతోంది. అయినప్పటికీ అన్న వస్త్రాల కోసమో, అణ్వాయుధాల కోసమో భారత్ ఎవరిముందూ తలవంచలేదు. దేశాన్ని ఎవరు ఏలుతున్నా.. వారు ఏకపక్షంగా తమకు తోచినట్టుగా నిర్ణయాలు తీసుకోలేదు. సొంత పార్టీ నేతలను, దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల నేతలను కలుపుకుని అందరి సలహాలు, సూచనల మేరకు విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దారు. ప్రధానంగా దేశ ప్రయోజనాలు, మరీ ముఖ్యంగా ప్రపంచ మానవాళి శాంతి సౌభాగ్యాలకు దోహదం చేసే విదేశాంగ విధానాన్ని అనుసరించారు. కొన్ని సందర్భాలలో విదేశాంగనీతిలో రాజీపడవలసిన అనివార్యత ఏర్పడినా.. దేశ ప్రయోజనాల్ని ఎవరూ ఎన్నడూ పణంగా పెట్టలేదు. ఫలితంగానే నిన్నమొన్నటి వరకూ.. 'భారత' కీర్తి ప్రతిష్ఠల్ని అంతర్జాతీయంగా సమున్నత స్థాయికి తీసుకువెళ్లగలిగారు.
అయితే, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనుసరిస్తున్న ఏకపక్ష విదేశాంగ విధానంతో అంతర్జాతీయంగా మన దేశ ప్రతిష్ఠ మసకబారింది. దేశ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి. భారతదేశం అనుసరించే విదేశాంగ విధానాన్ని ఒకప్పుడు వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి (స్ట్రాటజిక్ అటానమీ)గా చెప్పుకొనేవారు. దానివల్లనే దక్షిణాసియా దేశాలకు భారత్ ప్రాంతీయ నాయకత్వం వహించే స్థితికి చేరింది. కానీ, నేడు భారత విదేశాంగ విధానంలో స్పష్టత లోపించింది. ప్రత్యర్థి దేశాలకంటే వెనుకబడిపోయింది. అంతర్జాతీయంగా అనేక అవకాశాలు కోల్పోయింది. చివరకు-- నేడు భారత్ ఎవరిపక్షం ఎందుకు వహిస్తున్నదో, దానివల్ల సాధిస్తున్న ప్రయోజనాలేమిటో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి.
'ఎలాంటి స్నేహితులు ఉండాలో ఎంచుకొనే అవకాశం మీకు ఉంది. కానీ పొరుగున ఎవరు ఉండాలో నిర్ణయించడం మీ చేతుల్లో ఉండదు' అనేవారు అటల్‌బిహారీ వాజపేయి. ఆ కారణంగానే ఒక్క పాకిస్థాన్ మినహా మిగతా పొరుగు దేశాలతో వాణిజ్య, దౌత్య, సాంస్కృతికపరంగా చక్కటి సంబంధాలు నెలకొల్పడానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. భారత్ తనకు మించిన స్థాయిలో నేపాల్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, శ్రీలంక, మాల్దీవులకు అన్ని రకాలుగా సాయం చేసింది. అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్‌లను దాదాపుగా ఒంటిచేత్తో పునర్నిర్మాణం చేసింది. అఫ్ఘానిస్థాన్ పార్లమెంట్ భవనం నిర్మాణం మొదలుకొని రోడ్లు, బ్రిడ్జిలు, టెలిఫోన్ వ్యవస్థ వరకు అనేక రంగాలలో సాయం చేసింది. 1971--72లో తూర్పు పాకిస్థాన్ విముక్తమై బంగ్లాదేశ్‌గా అవతరించడానికి పాకిస్థాన్‌తో యుద్ధమే చేసిన భారత్.. ఆనాడు బంగ్లాదేశ్ శరణార్థులకు చోటిచ్చింది. వారి ఆకలి దప్పులు తీర్చడానికి దేశ ప్రజలపై అదనపు పన్నులు వేసింది. శ్రీలంకలో వేర్పాటువాదాన్ని అణచడానికి భారత్ తన సైన్యాన్నే (ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్-- ఐపీకేఎఫ్) పంపింది. పొరుగు దేశాలైన మయన్మార్, మాల్దీవులకు సైతం సాయపడింది. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా.. ఇదొక నిరంతర ప్రక్రియలా కొనసాగింది.నేడు 'నైబర్ హుడ్ ఫస్ట్' కాస్తా.. 'నైబర్ హుడ్ ఫర్‌గెట్'గా మారింది. భారత్‌ను ద్వేషించే దేశాలలో పాకిస్థాన్ సరసన బంగ్లాదేశ్ చేరిపోయింది. బంగ్లాదేశ్ పూర్తిగా చైనా చెప్పుచేతల్లోకి వెళ్లిపోయింది. హసీనా ప్రభుత్వ పతనం అనంతరం బంగ్లాదేశ్‌లో చైనా భారీగా పెట్టుబడులు పెట్టింది. మోంగ్లా ఓడరేవును, తీస్థా నదీ ముఖద్వారాన్ని చైనా అభివృద్ధి చేస్తోంది. నేపాల్, శ్రీలంక, మాల్దీవులతో సైతం భారత్ సంబంధాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఏదో సామెత చెప్పినట్లు.. సొమ్మూ పోయి, శని పట్టడానికి కారణం-- మన దౌత్యనీతిలో వచ్చిన మార్పే! పొరుగు దేశాలతో పరస్పర సహకారం, గౌరవం ఇచ్చిపుచ్చుకుంటూ స్వప్రయోజనాలను కాపాడుకోవలసిన దౌత్య విధానంలో రాజకీయాలు జొరబడడం వల్ల.. సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. బంగ్లాదేశ్‌లో అవామీలీగ్ నేత షేక్ హసీనాతో అనుబంధం పెంచుకోవడం వల్ల అమెను వ్యతిరేకించే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైనాకు దగ్గరయింది. అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ అధినేత తారిక్ రెహ్మాన్ చైనాకు తమ దేశపు తలుపులు బార్లా తెరిచాడు. అమెరికా విషయంలో కూడా ప్రధాని నరేంద్రమోదీ ఈ విధంగానే వ్యవహరించారు. ట్రంప్‌ను గెలిపించాలని ఆ దేశం వెళ్లి ఇండియన్ డయాస్పోరాకు పిలుపునిచ్చారు. పోనీ ట్రంప్ ఆ మేరకు నరేంద్రమోదీ పట్ల, భారత్ పట్ల కృతజ్ఞత చూపించాడా అంటే అదీలేదు. భారత్‌పై ఏకపక్షంగా టారిఫ్‌లు భారీగా విధించాడు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలుపై ఆంక్షలు విధించాడు. ఇరాన్ నుంచి కూడా చమురు దిగుమతి చేసుకోరాదని అంతకుముందే హెచ్చరించాడు. పైగా, అమెరికా ఆంక్షలకు తలొగ్గిన ఫలితంగా.. భారత మార్కెట్లను అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ముంచెత్తబోతున్నాయి. దాంతో, భారత రైతాంగం పరిస్థితి ప్రశ్నార్థకం కావడం ఖాయం.ఇటీవల విశాఖలో జరిగిన నేవీ ఫ్లీట్‌లో పాల్గొని స్వదేశానికి బయలుదేరిన ఇరాన్ ఓడను హిందూ మహాసముద్రంలో అమెరికా అత్యంత అమానుషంగా ముంచేసిన ఘటనపై భారత్ నోరు మెదపలేదు. తమ అతిథిని ఆ విధంగా చేయడమేమిటని అమెరికాను ప్రశ్నించలేదు. హిందూ మహాసముద్రంలో దొంగచాటుగా అమెరికా తన జలాంతర్గాములను మోహరిస్తే దానిని తప్పని ఖండించలేదు. ఇక, ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య జరిగిన ఆరు రోజుల అనంతరం భారత్ దౌత్యాధికారి ఒకరు ఢిల్లీలోని ఇరాన్ కాన్సులేట్‌కు వెళ్లి మొక్కుబడి సంతాపం తెలిపి వచ్చారు. ఈ దాడి ఘటనపై మన దేశాధినేత నోరు మెదపకపోవడం ఆశ్చర్యం. ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉండి ఉంటే.. ఈ పాటికే వాటిని ప్రయోగించి ఉండేది. ఆయా దేశాలను నాశనం చేయడానికి అమెరికా బూచీగా చూపించే అంశం-- అణ్వాయుధాలు కలిగి ఉండడం. దీనిని కూడా ఇండియా ప్రశ్నించలేకపోయింది. అన్నిటికంటే ముఖ్యంగా.. ఇరాన్‌తో యుద్ధానికి సిద్ధపడిన ఇజ్రాయెల్ దేశంలో, మన ప్రధాని నరేంద్రమోదీ పర్యటించడమే ఆశ్చర్యం. ఇజ్రాయెల్‌ను పర్యటించిన ఏకైక భారత ప్రధాని ఇప్పటివరకు ఒక్క మోదీయే. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. హమాస్‌తో ఇజ్రాయెల్ జరిపిన యుద్ధంలో చనిపోయిన 1,219 ఇజ్రాయెలీలకు సంతాపం వ్యక్తం చేశారేతప్ప, ఇప్పటివరకు అసువులు బాసిన 70 వేల మంది పాలస్తీనీయుల పట్ల చుక్క కన్నీరు కూడా కార్చలేకపోయారు.

# సంపద సృష్టికి అన్ని అవకాశాలు ఉపయోగించుకోవాలి: చంద్రబాబు

నీటిని సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. పెట్టుబడులు, వైద్యం, సూపర్ సిక్స్- సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య- నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై చర్చిస్తున్నారు. జిల్లాల వారీగా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను సీఎం అధికారులకు వివరించారు.
"రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. సంపద సృష్టించేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎలా ఉన్నామో జిల్లాల వారీగా వివరాలు ఉండాలి. గత వైకాపా హయాంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రాలేదు. ఉన్న కంపెనీలు కూడా పారిపోయిన పరిస్థితి అందరం చూశాం. వనరులు ఉన్నా సరైన రీతిలో ఉపయోగించుకోవాలి. లేదంటే వ్యర్థమే" అని చంద్రబాబు అన్నారు.

### అమరావతిలో క్రియేటివ్ సిటీ

అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏఐ, ఫిలిమ్, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. ఏమీ లేని ప్రాంతాల్లోనే కొన్ని దేశాల్లో టూరిజం అభివృద్ధి చేస్తున్నారని, రాష్ట్రంలోనే అనేక చరిత్రాత్మక ప్రాంతాలు, పుణ్యక్షేత్రాలు ఉన్నందున వాటిని అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. "సూర్యలంక మరో గోవాగా తయారవుతుంది. తిమ్మమ్మ మర్రిమాను వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తే బాగుంటుంది. కంభం చెరువు అసియాలోనే అతిపెద్ద మానవనిర్మిత నీటి వనరు" అని చంద్రబాబు అన్నారు.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో పోటీపడాలి

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లా కలెక్టర్లు పోటీపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో జిల్లాల వారీగా ర్యాంకులు ఇస్తామని తెలిపారు. పెట్టుబడులు రాబట్టడంలో కలెక్టర్లు క్రియాశీలకంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. జిల్లాల్లో ఉన్న అవకాశాలు, అనుకూలతల ఆధారంగా పెట్టుబడులు సహా, వివిధ రంగాలను ప్రోత్సహించేలా కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదిక జరిగేలా కలెక్టర్లు చూడాలని సూచించారు. మధ్యాహ్నం నుంచి శాంతిభద్రతల అంశంపై సీఎం సమీక్షించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు డీజీపీ, జిల్లాల ఎస్పీలు హాజరుకానున్నారు.

# వంట నూనెలపై సైతం యుద్ధం ప్రభావం..

## లీటర్ ప్యాకెట్‌పై 10 రూపాయలు పెంపు!

ఇరాన్ యుద్ధం గ్యాస్ ధరలపైనే కాదు వంట నూనెలపై సైతం ప్రభావం చూపిస్తుంది. ఇరాన్-ఇజ్రా యెల్, అమెరికా యుద్ధాల ప్రభావంతో వంటకు ఉపయోగించే ఆయిల్ ధరపై ఎఫెక్ట్ చూపుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో రెండు వారాల కిందట ధరలతో పోల్చుకుంటే.. ప్యాకెట్‌కు పది రూపాయలు అదనంగా పెంచి అమ్ముతున్నారు. దాంతో జనాలు గగ్గోలు పెడుతున్నారు. వంట నూనె తప్పనిసరి కాబట్టి.. ఎక్కువ పెట్టైనా తప్పక కొన్నాల్సిన పరిస్థితి నెలకొంది.యుద్ధం కొనసాగితే వంట నూనె ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వల్ల ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఏలూరు జిల్లాకు వంట నూనెకు సంబంధించిన ముడిసరుకు జలమార్గం ద్వారానే జరుగుతుంది. యుద్ధం రాకముందే సాధారణంగానే వంట నూనె ధరలు భారీగా పెరిగాయి. ఆ మధ్య లీటర్ ప్యాకెట్ ధర రూ.120కి తక్కువగా ఉండగా.. కొన్ని రోజులకు రూ.14-150కి చేరింది. ఇప్పుడు లీటర్ ప్యాకెట్ ధర రూ.170గా ఉంది. దీనికి పది రూపాయలు అదనంగా అమ్ముతున్నారు. యుద్ధం ఇలానే కొనసాగితే పరిస్థితి ఎలా ఉంటుందో మరి. ఉక్రెయిన్ యుద్ధం సమయంలోనూ వంట నూనె ధరలు భారీగా పెరిగాయి. కొరత సృష్టించి బ్లాక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.
మరోవైపు కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిపివేయడంతో రాజమండ్రిలోని హోటల్స్ రెస్టారెంట్లు మూతపడుతున్నాయి. అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు ప్రభావంతో హోటల్స్, రెస్టారెంట్లు సంక్షోభంలో పడ్డాయి. కొన్ని హోటల్స్, రెస్టారెంట్లు ఉదయం పూట తీసి రాత్రులు కట్టేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న గ్యాస్ నిలవలు నిండుకొనడంతో ఇక హోటల్స్, రెస్టారెంట్లు మూసివేయడం తప్ప మరో మార్గం లేదని హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు గగ్గోలు పెడుతున్నారు. హోటల్స్ లో పనిచేసే కొంతమంది కార్మికులను పనిలోకి రావద్దని తిరిగి పంపేస్తున్నారు. తక్కువ గ్యాస్ తో తయారయ్యే వంటకాలు మాత్రమే కస్టమర్లకు సఫరా చేస్తున్నారు.

# ప్రపంచ దేశాలపై ట్రంప్ మరో అస్త్రం..

ప్రపంచమంతా అల్లకల్లోలం అయిపోతున్నా.. ట్రంప్ మాత్రం తనకేమీ పట్టనట్టు "తగ్గేదేలే" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే గ్లోబల్ టారిఫ్‌లను అమెరికా సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఈ పరిణామం ట్రంప్ సర్కార్‌కు గట్టి ఎదురుదెబ్బగానే మిగిలింది. ఆ షాక్‌తో ఆగ్రహంతో రగిలిపోయిన ట్రంప్.. అలా సుంకాలను రద్దు చేసిందో లేదో.. వెనువెంటనే ప్రపంచ దేశాలపై 10 శాతం సుంకం విధించారు. అహం చల్లారలేదో.. ఏమో తెలియదు గానీ గంటల వ్యవధిలోనే 10 శాతాన్ని 15 శాతానికి పెంచేశారు. ఈ సుంకాలను 150 రోజులు అమలు చేస్తున్నట్లుగా ట్రంప్ ప్రకటించారు.ఇదంతా ఒకెత్తు అయితే తాజాగా మరో అస్త్రాన్ని బయటకు తీశారు. ప్రపంచ దేశాలపై సెక్షన్ 301 ఆయుధాన్ని బయటకు తీశారు. ఎలాగైనా ప్రపంచ దేశాల నుంచి సుంకాల వసూలు చేయాలన్న లక్ష్యంతో ఉన్న ట్రంప్ ఈ కొత్త అస్త్రాన్ని వెలుగులోకి తెచ్చారు. సెక్షన్ 301 అస్త్రంతో భారత్, చైనా సహా 16 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై దర్యాప్తు జరగనుంది. ఈ మేరకు అమెరికా వాణిజ్య శాఖ ప్రతినిధి జెమిసన్ గ్రీర్ ఒక కీలక ప్రకటన చేశారు. 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద.. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్, స్విట్జర్లాండ్, నార్వే, ఇండోనేసియా, మలేసియా, కాంబోడియా, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా, సింగపూర్, వియత్నాం, తైవాన్, బంగ్లాదేశ్, మెక్సికో, జపాన్ దేశాలపై ఈ దర్యాప్తు జరగనుంది. ఈ దేశాల్లో కెనడా లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

### సెక్షన్ 301 అంతరార్థం ఇదే

గ్లోబల్ టారిఫ్‌లను అమెరికా సుప్రీం కోర్టు రద్దు చేసిన కారణాన ఇతర దేశాలు అనుసరిస్తున్న "అన్యాయమైన వాణిజ్య విధానాలను" సవాలు చేసేందుకు అమెరికా దగ్గర ఉన్న పవర్‌ఫుల్ ఆయుధమే సెక్షన్ 301. వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న ట్రేడ్ పాలసీలు.. అమెరికా వ్యాపారాలకు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా? అనేదానిపై ఈ చట్టం కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు అధికారం లభిస్తుంది. ఏదైనా దేశం తమకు నష్టం కలిగించేలా ట్రేడ్ పాలసీలను అనుసరిస్తుందని తేలితే.. ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆ దేశంపై ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం కింద అధికారం ఉంటుంది. అలాంటి దేశాలపై చట్టబద్ధంగా భారీ సుంకాలు విధించడం లేదా ప్రతీకార చర్యలు తీసుకునేందుకు అమెరికాకు మార్గం సుగమం అవుతోంది. అందుకోసమే ట్రంప్ సర్కార్ తాజాగా సెక్షన్ 301 అస్త్రాన్ని బయటకు తీసింది.ఇప్పటికే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచ దేశాలు అల్లాడిపోతుంటే.. తాజాగా ట్రంప్ పరిపాలన సెక్షన్ 301 అస్త్రాన్ని వాణిజ్య దేశాలపై సంధిస్తోంది. ఈ పరిణామాలు ఎటువైపు దారి తీస్తాయో వేచి చూడాలి.

# ఆర్థిక విధ్వంసానికి పాల్పడింది జగనే

అమరావతి : "జగన్ రైతు వ్యతిరేక విధానాలతో నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న 81 మంది అన్నదాతల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పరిహారం చెల్లించింది. వైకాపా ప్రభుత్వం పంట బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో మూడు సీజన్లకు సంబంధించిన రూ.1,990 కోట్ల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడింది" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు."జగన్ జమానాలో శ్రీవారి పరకామణిలో రూ.75 వేల విలువైన డాలర్లు దొంగతనం చేసిన వ్యక్తి..రూ.15 కోట్లు తితిదేకు రాసిచ్చి పునీతుడయ్యారని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉంది. రూ.వేల కోట్ల అక్రమార్జనకు పాల్పడ్డారని సీబీఐ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన అదే రీతిలో భారీ చెల్లింపులు చేసి పునీతులవుతారా" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు."బీసీ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీల కింద చెల్లించాల్సిన రూ.110 కోట్లను జగన్ ఎగ్గొట్టారు. ఆయన విద్యుత్ ఛార్జీలు పెంచితే..ట్రూడౌన్‌తో వాటిని తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిది"అని మంత్రి సవిత తెలిపారు."వైకాపా ప్రభుత్వంలో 11 లక్షల పింఛన్లను అన్యాయంగా తొలగించి పేదల పొట్టగొట్టారు. మృతి చెందినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారివే కూటమి ప్రభుత్వంలో తొలగించాం. స్పౌస్ కోటాలో ప్రతి నెలా వితంతువులకు పింఛన్లు మంజూరు చేస్తున్నాం. జగన్ తన సొంత ఛానల్, అనుకూల మీడియాలో ఆరు లక్షల పింఛన్లు తొలగించారని....మరో 7.46 లక్షల పింఛన్లు తొలగించబోతున్నారంటూ అసత్యాలు ప్రచారం చేయిస్తున్నారు" అని సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు."వైకాపా ప్రభుత్వంలో రోజుకు సగటున నలుగురు బాలికలపై అఘాయిత్యాలు జరిగాయి. తాడేపల్లి ప్యాలెస్‌కు కూతవేటు దూరంలో ఓ అంధ బాలికపై అత్యాచారం జరిగినా జగన్ పట్టించుకోలేదు. 2 శాతం కేసుల్లోనే శిక్షలు పడటం ఆయన వైఫల్యం. అలాంటి వ్యక్తి మహిళల భద్రత గురించి మాట్లాడటం సిగ్గుచేటు" అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు.

# నల్లకాల్వలో ఇచ్చిన మాటే.. పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణం!

దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మరణం తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని జగన్ నల్లకాల్వలో ఇచ్చిన మాట (ఓదార్పు యాత్ర) ఆ పార్టీ స్థాపనకు పునాది వేసింది. ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పడంతో.. ఇచ్చిన మాట కోసం ఆ పార్టీని వదిలి, వైయస్సార్సీపీని జగన్ స్థాపించారు.'అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ప్రజల కోసం పోరాటం చేశా. మొదటి నుంచీ ప్రజలు, దేవుడ్నే నమ్ముకుని ముందుకు సాగా. వైసీపీ ఆవిర్భావం తర్వాత దేశ రాజకీయాల్లో కూడా మార్పులు కనిపించాయి. వైసీపీ కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ నిలుస్తుంది. ఈ పార్టీ కొన్ని కోట్ల మంది ప్రజలది. అందరి ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా పార్టీ నిలిచింది. పార్టీ లోపల ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తాం. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. వైసీపీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ తెలిపారు.

# అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న మద్దూర్ పోలీసులు.

మేకార్తి దినపత్రిక మార్చి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

05-03-2026 తేదీన టి-ఫైబర్ కంపెనీలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న వెచరేణి గ్రామానికి చెందిన ద్యానబోయిన చంద్రం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో భాగంగా, వల్లంపట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టి-ఫైబర్ పరికరాలకు సంబంధించిన 120 ా సామర్థ్యం గల మూడు బ్యాటరీలు 27-02-2026 తేదీన గుర్తు తెలియని వ్యక్తులు స్విఫ్ట్ కారులో వచ్చి "లదూనుర్ గ్రామ పంచాయతీకి పరీక్ష కోసం తీసుకెళ్తున్నాము" అని చెప్పి తీసుకెళ్లారని తెలిపారు. దొంగతనం జరిగిన బ్యాటరీల విలువ సుమారు రూ.45,000/- ఉంటుందని పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు మద్దూర్



పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.62/2026 ఖ/ం 305 దీచీూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు సమయంలో 12-03-2026 తేదీన పోలీసులు మద్దూర్ గ్రామ కమ్మన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నప్పుడు అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను స్విఫ్ట్ కారుతో పాటు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు తమ పేర్లు 1. కొత్తపల్లి సాయిరాం (30 సంవత్సరాలు), అంబేద్కర్ నగర్, జనగాం మరియు 2. ఉదారి వెంకటేష్ (31 సంవత్సరాలు), జనగాం అని వెల్లడించారు.విచారణలో నిందితులు తాము టి-ఫైబర్ కంపెనీలో ముందుగా పని చేసిన అనుభవం ఉండటంతో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉన్న బ్యాటరీలను దొంగిలించి అమ్మాలని యోచించి, 27-02-2026 తేదీన వల్లంపట్ల గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి 120 ా సామర్థ్యం గల మూడు బ్యాటరీలు దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. అలాగే అదే రోజు చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి 65ా సామర్థ్యం గల మూడు బ్యాటరీలు కూడా దొంగిలించినట్లు తెలిపారు.నిందితుల వద్ద నుండి 1. మొత్తం 6 బ్యాటరీలు మరియు 2. స్విఫ్ట్ కారు (టూ-27-జు-4992) ను స్వాధీనం చేసుకోని, నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరచడం జరిగింది.

# ప్రభుత్వానికి అందజేయాల్సిన,8 కోట్ల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు తరలింపు

– మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇద్దరిపై కేసు నమోదు

మేకార్తి దినపత్రిక, మార్చ్ 12 మంచిర్యాల



ప్రభుత్వానికి అందజేయాల్సిన రూ.8 కోట్ల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలించి సొమ్ము చేసుకున్నారనే అభియోగం మేరకు ఇద్దరు రైస్ మిల్ యజమానులను మంగళవారం సాయంత్రం పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వానికి సరఫరా చేయాల్సిన రూ.8కోట్ల వడ్ల బియ్యం పక్కదారి పట్టించారనే అభియోగం మేరకు జన్నారం మండలం కలమడుగు గ్రామ సమీపాన ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ్మామాడ్రన్ రైస్ మిల్లు యజమానులైన యాదగిరి లక్ష్మీకళ్యాణి, యాదగిరి స్వదేశిరావును అరెస్టు చేసినట్లుగా లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి. మంగళవారం సాయంత్రం తెలిపారు. కలమడుగు గ్రామంలోని లక్ష్మీనరసింహ్మా మాడ్రన్ రైస్ మిల్లుకు సరఫరా అయిన రూ.8 కోట్ల వడ్ల బియ్యాన్ని 2022 -- 2024 సంవత్సరాలకుగాను ప్రభుత్వ సివిల్ సప్లైకి సరఫరా చేయలేదు. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శ్రీకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతంలోనే కేసు నమోదు చేసి, మంగళవారం సాయంత్రం ఆ ఇద్దరు యజమానులను అరెస్ట్ చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వ్యవహారం మండలంలో చర్చనీయంశమైంది.

# తెలంగాణలో ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడి!

మేకార్తి దినపత్రిక, మార్చ్ 12 ప్రతినిధి

హైదరాబాద్:మార్చి తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నా డు. పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారం నుంచి సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 నుంచే ఎండ తీవ్రత పెరుగుతోంది. ఉదయం 10 గంటల తర్వాత హైదరాబాద్ సహా వివిధ జిల్లా కేంద్రాల్లోని రహదారులపై జన సంచారం తగ్గుతోంది. ఓ వైపు ఎండ వేడి, మరో వైపు తీవ్రమైన ఉక్కపోత తో ప్రజలు అల్లాడిపోతు న్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఎండ తీవ్రత పెరుగుతున్నందున ఈనెల 16 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించ నున్నట్లు అధికారులు ప్రకటించారు.తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 16వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ప్రస్తుత విద్యా సంవత్సరం చివరి పని దినమైన ఏప్రిల్ 23వ తేదీ వరకుతరగతు లు నిర్వహించుకోవచ్చు నని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంట ల వరకు పనిచేస్తాయని అన్నారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలలు కూడా కచ్చితంగా ఒంటిపూట పనిచేయాల్సి ఉంటుందని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఎవరికీ మినహాయింపు ఉండదని.. మధ్యాహ్నం తర్వాత స్కూళ్లు తెరిచి ఉండటానికి వీల్లేదని అధి కారులు స్పష్టం చేశారు.ఇక ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి.. వేసవి సెలవులపై కూడా తెలంగాణ విద్యా శాఖ కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్ 23 స్కూళ్లకు చివరి పని దినం కాగా.. ఏప్రిల్ 24 నుంచి రాష్ట్రంలోని అన్ని గవర్నమెంట్, ప్రైవేటు



స్కూళ్లకు ఎండాకాలం సెలవులు ప్రారంభం అవుతాయని తెలిపింది. 2026-27 విద్యా సంవత్స రానికి సంబంధించి జూన్ 12న తిరిగి తరగతులు పునఃప్రారంభం కానున్నట్లు విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం రంజాన్ మాసం కొనసా గుతుండగా.. ఈనెల 19న రంజాన్ పండగ నిర్వహిం చుకోనున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని పాఠశాల సమయాల్లో మార్పులు చేస్తూ.. తెలంగాణ విద్యాశాఖ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ ఉర్దూ మీడియం స్కూళ్లలో టైమ్ టేబుల్ మార్చేసింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ స్కూళ్లలో తరగతులు నడుస్తున్నాయి. ఈ టైమ్ టేబుల్ మార్చి 15 వరకు ఉండనుంది. ఆ తర్వాత ఈ స్కూళ్లలోనూ మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు.

# నిజాంబాద్ జిల్లా లో కాంగ్రెస్ నాయకుడు దారుణ హత్య

మేకార్తి దినపత్రిక, మార్చ్ 12 నిజాంబాద్



నిజామాబాద్ జిల్లా ఉమ్మడి ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈమ్మడి గోపి ముదిరాజ్ దారుణ హత్య ఈమ్మడి గోపి ముదిరాజ్ రాజకీయ కక్ష్యాల నేపథ్యం లోనే గోపి ముదిరాజ్ గారి మేనల్లుడు ఆయనను దారుణంగా అత్య చేయటం జరిగింది.ఈమ్మడి గోపి ముదిరాజ్ గారు ఆతి సామాన్య కుటుంబంలో జన్మించి జాతి శ్రేయస్సు కోసం పాటు పడుతూ ధార్పల్లి మండల ఎంపీపీ పనిచేశారు...బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ఇందల్వాయి మండలంలోనీ తన గ్రామానికి కారులో వెళ్తున్న సమయంలో మరో కారులో వచ్చి కార్ ను డి కొట్టి కత్తులతో పొడిచి ఆతి దారుణంగా హత్య చేయటం జరిగింది .ఏది ఏమైనా మరో ముదిరాజ్ బిడ్డరాజకీయంగా ఎదిగే క్రమంలో రాజకీయ పాత కాక్ష్యాల నేపథ్యం లోనే మర్డర్ కావటం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లో సంచల విషయం.ఈ హత్యను చేసిన వారిని చేయించిన వారిని కఠినంగా శిక్షించాలి మండల వాసులు ముక్త కంఠంతో చెప్తున్నారు

# సిద్దిపేట జిల్లాలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విధింపు

మేకార్తి దినపత్రిక మార్చి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లాలో జరగనున్న పదవ తరగతి (ఎస్ ఎస్ సి) వార్షిక పరీక్షల నేపథ్యంలో, పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు మరియు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, 163దీచీూ 2023 సెక్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (దీచీూ 2023) సెక్షన్ 163 ప్రకారం, జిల్లాలోని 82 పరీక్షా కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించారు.

ఈ ఆంక్షలు పరీక్షలు జరిగే రోజుల్లో, అంటే మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు, పరీక్ష జరిగే ప్రతిరోజూ ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు అమలులో ఉంటాయి. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో కర్రలు, రాళ్లు, ఆయుధాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులు కలిగి ఉండటం నేరం. అలాగే, ఎగ్జామినేషన్ మెటీరియల్‌కు సంబంధించిన నిషేధిత కాగితాలను తీసుకెళ్లడం పూర్తిగా నిషేధం. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను



తప్పనిసరిగా మూసివేయాలని కమిషనర్ ఆదేశించారు.

ఈ ఉత్తర్వుల నుండి కింది వారికి మినహాయింపు ఉంటుంది:

- విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు.
- విధుల్లో ఉన్న సైనిక సిబ్బంది.
- విద్యాశాఖకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు.
- అంత్యక్రియల ఊరేగింపులు.

విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా పరీక్షలు రాసేలా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన బందోబస్తు మరియు రక్షణ ఏర్పాట్లు చేయాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

# దుబ్బాక ఆస. ముత్యం కు బీ. ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు.2026.

మేకార్తి దినపత్రిక 12/03/2026. సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.




సీనియర్ దళిత నాయకుడు ఆస ముత్యం ప్రతిష్ఠాత్మకమైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు -2026కు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని జాతీయ అవార్డు కమిటీ అధికారికంగా ప్రకటించింది.అవార్డు ఎంపిక పత్రాన్ని నల్ల రాధాకృష్ణ, బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు అంబేద్కర్ సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులు, సంఘసేవకులు, రచయితలు, కవులు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తుందని తెలిపారు.

ఈనెల మార్చి 15న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరగనున్న బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఆస ముత్యం ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు దక్షిణ భారతంలోని ఆరు రాష్ట్రాలు--- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు పుదుచ్చేరి--- నుంచి సుమారు 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.

అవార్డు ఎంపిక పత్రాన్ని అందజేసిన బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణతో పాటు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, సిద్దిపేట జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యుడు కుంభాల రవీందర్ ఆస ముత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంజన్న ఆశీర్వాద పాదయాత్రను విజయవంతం చేయండి






– బిజెపి సిరిసిల్ల ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి...

– బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్...

మేకార్తి దినపత్రిక మార్చ్ 12 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు మున్సిపల్ ఎన్నికలలో బిజెపి నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనందుకు గాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ మార్చి 14 శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారు ఆలయం నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు 40 కిలోమీటర్ల మేర అంజన్న ఆశీర్వాద పాదయాత్రను చేపట్టడం జరిగింది ఈ పాదయాత్రకు గంభీరావుపేట మండల నాయకులు భాజపా సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు దేవరాజు నాయకులు డాక్టర్ సత్యనారాయణ దేవరాజు రవీందర్ నర్సింలు దేవేందర్ యాదవ్ రవీందర్ నాయక్ ఎల్లం నరేష్ భాస్కర్ నాయక్ రాజు తిరుపతి దేవేందర్ నాయక్ నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణకు త్వరలో కొత్త పోలీస్ బాస్.

– తుది దశకు చేరిన డీజీపీ ఎంపిక ప్రక్రియ.

మేకార్తి దినపత్రిక మార్చి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఢిల్లీలో ఎంపిక కమిటీ సమావేశంకు హాజరైన సీఎస్ రామకృష్ణారావు. సీవీ ఆనంద్, శిఖా గోయల్, సౌమ్య మిశ్రా, వినాయక్ ప్రభాకర్ ఆప్టే పేర్లు పరిశీలనలో ఉన్నాయని సమాచారం. నలుగురిలో ఒకరి పేరు తీసేసి ముగ్గురి పేర్లతో కూడిన జాబితాను రాష్ట్రానికి పంపనున్న యూపీఎస్సీ యూపీఎస్సీ పంపిన ముగ్గురిలో ఒకరిని ప్రభుత్వం ఎంపిక చేయాల్సి ఉంటుంది అయితే రేవంత్ రెడ్డి సీవీ ఆనంద్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం..

# బిజెపి రాష్ట్ర మీడియా పానలిస్ట్ గా డా.బొంగోని సురేష్ గౌడ్.

మేకార్తి దినపత్రిక మార్చి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం నన్ను బీజేపీ రాష్ట్ర మీడియా పానలిస్ట్ గా నియమించడం పట్ల నాకు ఎంతో ఆనందం మరియు గౌరవంగా భావిస్తున్నాను. ఈ బాధ్యతను నాపై ఉంచిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ఈ సమయంలో, పార్టీ సిద్ధాంతాలను మరియు కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు మీడియా ద్వారా మరింత సమర్థవంతంగా చేరవేయడానికి నా వంతు కృషి చేస్తాను. పార్టీ బలోపేతం కోసం, ప్రజల సమస్యలను సమాజం ముందుకు తీసుకురావడంలో మరియు పార్టీ విధానాలను ప్రజలకు వివరించడంలో నా బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని హామీ ఇస్తున్నాను. డా. బొంగోని సురేష్ గౌడ్ బీజేపీ రాష్ట్ర మీడియా పానలిస్ట్.

# నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

మేకార్తి దినపత్రిక మార్చి 12
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండల గ్రామానికి చెందిన మల్లికార్జున స్వామి ఆలయ ఉత్సవ కమిటీ ధర్మకర్త లింగం--కృష్ణవేణి దంపతుల పెద్ద కుమార్తె లాస్య -- శ్రీనివాస్ వివాహ వేడుకల్లో భాగంగా గుర్జకుంటలోని భద్రకాళి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో కొమురవెల్లి, చేర్యాల మండల నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి . ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవిని శ్రీనివాస్, ఆలయ చైర్మన్ గంగం నరసింహ రెడ్డి, కొమ్ము నర్సింగ్ రావు, గిరి కొండల్ రెడ్డి, మంజ మల్లేశం,లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, కోయడ శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్, బొచ్చు ఎల్లయ్య, చెరుకు రమణారెడ్డి, మల్లం బాలయ్య, జంగని రవి, తురాయి నవీన్ గౌడ్, స్వాములపల్లి రమేష్, దాసరి శ్రీకాంత్, కోళ్ల సాయిలు, ఎరుపుల రాజు, ఉప్పల వంశీకృష్ణ, చింతల పరుశరాములు, మాట్ల మురళి, పుట్ట కనకరాజు, బుడిగె బిక్షపతి, చంద్రం, గొల్లపల్లి శీను, సార్ల కనకయ్య, ఏసిరెడ్డి మల్లారెడ్డి, విజేందర్ రెడ్డి , చింతల రమేష్ పాల్గొన్నారు.

# 39 వ డివిజన్ ప్రజలందరికీ ఆహ్వానం

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి. మార్చ్ 12.



13-03-2026 శుక్రవారం ఉదయం 10.44 గంటలకు శివంజనేయ వీధి లో 39వ డివిజన్ బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరుగుతుంది. కార్యాలయ ప్రారంభోత్సవానికి గౌరవనీయులు కరీంనగర్ మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ విచ్చేయుచున్నారు. 39వ డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ప్రజలందరూ హాజరు కాగలరని విజ్ఞప్తి చేస్తున్నాను డివిజన్ ప్రముఖులు , పెద్దలు ,మిత్రులు అమ్మలు, అక్కలు ,అన్న తమ్ముళ్లు, శ్రేయోభిలాషులు తమ తమ వ్యక్తిగత మరియు డివిజన్ సమస్యలు తెలియజేయడానికి ఉపయోగపడే విధంగా కార్యాలయం ఏర్పాటు చేస్తున్న దృశ్య ఇదే మీ అందరికీ ఆహ్వాన పత్రికగా భావించి తప్పకుండా హాజరు కాగలరని కోరుకుంటున్నాను. డివిజన్ ప్రజల శ్రేయస్సు అభివృద్ధి కోసం మీ అందరి సహకారం కోరుకుంటూ.మీ 39వ డివిజన్ సేవకుడు మాసం గణేష్ బీజేపీ కార్పొరేటర్.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో త్వరలో సాఫ్ట్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక మార్చి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్



తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఇచ్చిన ఉత్తర్వులను ఆదేశించి కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధి లోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు 100 వంద రోజులు ప్రణాళిక ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటకు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించే పనిలో భాగంగా సాఫ్ట్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ని రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం వారు అనుమతులు ఇచ్చారు. ఈ రెండు రోజుల వర్క్ షాప్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం మరియు జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డిపేట వారు పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి తెలియజేశారు. ఈ వర్క్ షాప్ నిర్వహించే తేదీలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్,డాక్టర్ వై ఆంజనేయులు, డాక్టర్ జె శ్రవణ్ కుమార్, డాక్టర్ అడివిష్ణు, వి. వాణి,బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# హత్యయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్ :

టూ టౌన్ పోలీస్ స్టేషన్.

మేకార్తి దినపత్రిక మార్చి 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




ఫిర్యాదిదారుడు ఎండి అర్షద్ తండ్రి హుస్సేన్ =/శీ సాజిద్ పుర సిద్దిపేట్ టౌన్ తేదీ 10.01.26 రోజున సాయంత్రం అందాజా 05:30 గంటల సమయంలో తన పక్క షాప్ అతను అయినా ఎండి షాబుద్దీన్ తండ్రి గౌస్ గత కొన్ని రోజుల నుండి తన యొక్క మటన్ షాప్ సరిగా నడవడం లేదని, దానికి కారణం ఫిర్యాది మరియు తన తమ్ముడు షాహిద్ లు అని మనసులో పెట్టుకొని కక్ష పెంచుకొని ఇనుప రాడుతో ఫిర్యాదు తమ్ముడు షాయిద్ ను వెనకాల నుండి తలపై కొట్టగా రక్త గాయాలు అయి, అక్కడికి అక్కడే పడిపోయినాడని మరియు అడ్డువచ్చిన ఫిర్యాదిని ఇనుప రాడుతో కాళ్లపై కొట్టినాడని, షాయిద్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రి సిద్దిపేటకు, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రి సికింద్రాబాద్ తరలించినామని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి ఈరోజు12.03.26 నిందితుడైన ఎండి షాబుద్దీన్ అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగినదని సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలియజేశారు.

# ఫోను పోడగొట్టుకున్న వాళ్లకు తిరిగి అప్పజెప్పిన రూరల్ పోలీస్

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 12.



కరీంనగర్ జనవరి 27వ తారీకున యశ్వాడ బాల సరస్వతి అను వ్యక్తి తన వన్ ప్లస్ ఫోన్ను బొమ్మకల్ గ్రామంలో పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా ఆ ఫోను మహారాష్ట్రలో ఉన్నదని కనుక్కొని ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ విశ్వతేజ అట్టి ఫోన్ను రికవరీ చేయడం జరిగింది గురువారం నాడు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అట్టి ఫోన్ ను సంబంధిత యజమాని అయిన బాల సరస్వతి కి అప్పగించారుఏ నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్కరీంనగర్ రూరల్ పిఎస్.

# సింగరేణిని రాజకీయాల బలి చేయొద్దు - కంపెనీ భవిష్యత్తుతో ఆటలాడకండి

మేకార్తి దినపత్రిక మర్చి 12 విజయ్ మోహన్ రెడ్డి కరీంనగర్ రూరల్ రిపోర్టర్



తెలంగాణ రాష్ట్రానికి ఆర్థికంగా ఎంతో కీలకమైన సింగరేణి కంపెనీను కొందరు రాజకీయ నాయకులు మరియు అధికారులు రాజకీయ వేదికగా మార్చడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం కొంతమంది అధికారుల వ్యవహార శైలి చూస్తే జీఎం కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలుగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లా మారుతున్నాయనే భావన కలుగుతోంది.కొంతమంది అధికారులు ప్రజా ప్రతినిధులకు సేవ చేయాల్సిన స్థితిలో కాకుండా పాలేరుల్లా పనిచేస్తూ కంపెనీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే సింగరేణి కంపెనీ భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంది.సింగరేణి కంపెనీపై ఆధారపడి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 42,000 మంది కార్మికులు మరియు వారి కుటుంబాలు జీవిస్తున్నారు. ఈ కంపెనీ బలహీనపడితే వేలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి సింగరేణిని రాజకీయాల బలి చేయకుండా కంపెనీ అభివృద్ధి మరియు కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.సింగరేణి సంస్థను రాజకీయ జోక్యాల నుండి దూరంగా ఉంచి పారదర్శకంగా నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేదంటే కార్మికులు మరియు ప్రజలు ఈ పరిస్థితిపై తీవ్రంగా స్పందించాల్సిన పరిస్థితి వస్తుంది.-- మొలుమూరి శ్రీనివాస్ జిల్లా బీజేపీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు

# గంభీరావుపేటలో ఐసీసీ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు..

మేకార్తి దినపత్రిక మార్చి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని జామా మస్జిద్లో గురువారం రోజు ఐసీసీ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ దేవుడి దయవల్ల అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జామా మసీద్ ఇమామ్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ యాసీన్ రవుఫ్ పాషా మొహమ్మద్ నవీన్ అలీ మొహమ్మద్ మోయిజ్ ఖలీల్ రిజ్వాన్ ఖాన్ షైబాజ్ తబ్రేజ్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు

# నాగంపేట గ్రామంలో వారసంత ప్రారంభం

- సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి...

మేకార్తి దినపత్రిక మార్చ్ 12 గంభీరావుపేట మండల రిపోర్టర్





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో గురువారం వారసంత కూరగాయల మార్కెట్ ప్రారంభం చేయడం జరిగింది సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ వారసంతను వివిధ గ్రామాల నుంచి వచ్చిఈ వారసంతను విజయవంతంచేయగలరని అన్నారు నాగంపేట గ్రామస్తుల సహకారంతో మరియు నాగంపేట పాలకవర్గం మరియు అన్ని పార్టీల నాయకులు కలిసి నిర్ణయం తీసుకోవడం జరిగినది

# 100 డయల్ దుర్వినియోగం చేసిన వ్యక్తిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

మేకార్తి దినపత్రిక మార్చి 12 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం . 11 /3/ 2026 రోజున నర్మల గ్రామానికి చెందిన రాజబోయిన.కృష్ణకాంత్ తండ్రి బాలయ్య అను వ్యక్తి అర్ధరాత్రి సమయంలో అనవసరంగా 100 డయల్ కి పలుమార్లు ఫోన్ చేసి గొడవ జరగపోయినా జరిగినట్లు ఫోన్ చేస్తూ, 100 డయల్ చేసి సమయాన్ని దుర్వినియోగం చెయ్యగా. రాజబోయిన .కృష్ణకాంత్ ఇంటికి వెళ్లగా బ్లూకోట్ సిబ్బందితో దురుసుగా మాట్లాడి విధులకు ఆటంకపరచినాడు. కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ. పి. అనిల్ తెలిపారు

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 08 మందికి జైలు శిక్షలు జరిమానాలు, 106 మందికి జరిమానాలు.

- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.
- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.



మేకార్తి దినపత్రిక, మార్చ్ 12 వేములవాడ

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 114 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు గురువారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 08 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు, 106 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..

**జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు.**

1. 24 మందికి ఒక్కొక్కరికి 6,000/- రు. జరిమానా.
2. 08 మందికి 05 రోజుల జైలు శిక్ష.ఒక్కొక్కరికి 5,000/- రు. జరిమానా.
3. ఇద్దరికి ఒక్కొక్కరికి 3,500/- రు. జరిమానా.
4. 72 మందికి ఒక్కొక్కరికి 2000 రు. జరిమానా.
5. 08 మందికి ఒక్కొక్కరికి 4000 రు. జరిమానా.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.

**ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ**

ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# వెంచర్లు లేఅవుట్లు వేసిన కొన్న నేరమే సెక్రటరీ

- పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం శిక్ష అర్హులు
- వెంచర్ల ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన పంచాయతీ అధికారులు

మేకార్తి దినపత్రిక

చుంచుపల్లి ఫిబ్రవరి 11 (): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా వెంచర్లు వేసి అమాయక ప్రజలను ఆకర్షించడానికి అన్ని అనుమతూలు ఉన్నాయంటూ ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారు..1/70 యాక్ట్ తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు , ప్లాట్ ఫర్ సేల్ అని బోర్డులతో మోసం చేస్తారు జాగ్రత్త అనే టైటిలతో దినపత్రికలలో ప్రచూరించిన కథనానికి స్పందించిన మండల పంచాయతీ అధికారులు. చుంచుపల్లి తండా గ్రామ పంచాయితీ పరిధిలో మెడికల్ నర్సింగ్ కాలేజీ ముందు వేసిన వెంచర్లలో బుధవారం చుంచుపల్లి తండా పంచాయితీ సెక్రటరీ సత్యనారాయణ అక్రమ లేఅవుట్లు వెంచర్లు గ్రామపంచాయతీ అనుమతి లేకుండా వేసినవని వీటిని ఎవరైనా కొనుగోలు చేసిన విక్రయించిన ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం శిక్ష అర్హులు అవుతారని గ్రామ ప్రజలకు చుట్టుపక్కల ప్రజలందరికీ తెలియజేసే విధంగా వెంచర్ ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది. దయచేసి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా మీ కష్టాన్ని వృధా చేసుకోవద్దని అనుమతులు లేని అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని మాయ



మాటలు నమ్మి కొనుగోలు చేసినచో అనేక ఇబ్బందులు కలుగుతాయని అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసినట్టయితే వాటికి ఎటువంటి ఇంటి నెంబర్లు ఇవ్వడం కుదరదని హక్కు పత్రాలు ఉండవని ఇంటి నిర్మాణం చేయడానికి కూడా అర్హత ఉండదని కావున అక్రమ వెంచర్లలో ఎటువంటి ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారులు తెలియజేసినారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రజలు మోసపోకుండా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్రమ వెంచర్లు వేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వెంచర్లలో లోపల చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని గతంలో కూడా మెడికల్ కాలేజీ చుట్టుపక్కల ప్రభుత్వ స్థలం అన్యక్రాంతమైందని ఇప్పుడు వేసిన ఈ వెంచర్లలో కూడా ప్రభుత్వ స్థలం ఉందేమోనని సందేహం వెలుగొచ్చుతున్న ప్రజలు. ఏదిఏమైనాప్పటికీ పంచాయతీ అధికారులు ధైర్యంతో ప్రజలెవరు మోసపోకూడదని ఉద్దేశంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో ప్రజలకు మంచి జరిగే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ పెద్దాపూర్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు సభ

మేకార్తి దినపత్రిక



మా పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 9వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసి, తమ సీనియర్ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వం వల్లనే తాము ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన 9వ తరగతి విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అనంతరం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులందరికీ ప్రత్యేకంగా భోజనాన్ని ఏర్పాటు చేశారు.

ఈ వీడ్కోలు సభ ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# సంచార జాతుల సమగ్ర సర్వే పుస్తకం ఆవిష్కరించిన మేయర్ కోలగని శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక

సంచార, అర్థసంచార, విముక్త జాతుల ఆర్థిక--సామాజిక స్థితిగతులపై నిర్వహించిన సమగ్ర సర్వే ఆధారంగా రూపొందించిన పుస్తకాన్ని కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు. సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వే దేశంలోనే తొలి ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార జాతుల జీవన పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి పుస్తకరూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ పుస్తకం ద్వారా ప్రభుత్వానికి,



ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ యంత్రాంగానికి, విశ్వవిద్యాలయాలకు, పరిశోధకులకు, సివిల్స్‌కు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉపయోగకరమైన సమాచారం అందుతుందని చెప్పారు. సామాజిక సమరసతా వేదిక ప్రతినిధులు వివరించిన ప్రకారం అక్టోబర్ 26 నుంచి డిసెంబర్ 31 వరకు తెలంగాణలోని 29 జిల్లాల్లో 33 సంచార తెగలకు చెందిన కుటుంబాలపై సర్వే నిర్వహించారు. 70 మందికి పైగా కార్యకర్తలు 1450 కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకుని, సుమారు 7 వేల మందికి పైగా సభ్యుల వివరాలను సేకరించారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు 25కి పైగా అంశాలపై ప్రశ్నావళి రూపొందించి సమాచారం సేకరించినట్లు తెలిపారు. ఆ వివరాలను గణాంకాల రూపంలో మ్యాప్లు, గ్రాఫ్‌లతో సమీకరించి 136 పేజీల కలర్ పుస్తకంగా ప్రచురించినట్లు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలు గడిచినా సంచార జాతులలో అనేక కుటుంబాలు ఇంకా పక్కా ఇళ్లు, విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, ప్రభుత్వ పథకాల వంటి ప్రాథమిక సదుపాయాలకు దూరంగా ఉన్న పరిస్థితి ఈ సర్వే ద్వారా బయటపడిందన్నారు. ఈ వర్గాల అభ్యున్నతికి పాలకులు, సమాజం కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక జిల్లా అధ్యక్షుడు తుమ్మల రమేష్ రెడ్డి, తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు, బోయిని పురుషోత్తం, కనికరం లక్ష్మణ్, ఉండేటి శ్రీకాంత్, దావు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రం చేయించి క్లోరినేషన్ చేసిన మంచి నీటి ట్యాంకులు

మేకార్తి దినపత్రిక



ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం దమ్మపేట పంచాయతీ పరిధిలో గల ఏడు మంచి నీటి ట్యాంకులలో పేరుకుపోయిన పూడికను తీయించి, బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించారు. ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయడమే తమ లక్ష్యమని, గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, నీటిని వృథా చేయకుండా, పొదుపుగా వాడుకోవల్సిన మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ నీటిని కాపాడుకునేందుకు వారి వంతు ప్రయత్నం చేయాలని అన్నారు. నీటి పొదుపు పట్ల మరింత బాధ్యతగా ఉండాలని, ఇతరులకు అవగాహన కల్పించడంలో ముందుండాలని, నీటి సరఫరా అంతరాయం రాకుండా ప్రతీ నెల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయిస్తున్నాము అని పంచాయతీ పాలక వర్గ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, గ్రామస్తులు దేవయ్య, శంకరగిరి అయ్యప్ప, చిలకా శ్రీను, పంపు ఆపరేటర్లు రాంబాబు, అన్నవరం, అజీజ్, రాఘవులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

మేకార్తి దినపత్రిక



తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లింల పవిత్ర మాసం రంజాన్ ఉపవాసాల సందర్భంగా (పాత పాల్వంచలోని మజిద్-ఎ-మహ్మదీయ మజిద్ లో మంగళవారం రాత్రి కొత్వాల తోపాటు ఆయన సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు,ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మజిద్ కమిటీ సభ్యులు కొత్వాల ను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎంతో నియమ నిష్టలతో ముస్లింలు ఉపవాస దీక్షలు చేస్తారని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజిద్ కమిటీ సభ్యులు షేక్ జానీమియా, షేక్ ఖాజామియా, షేక్ ఖయ్యుమ్, ఎండీ ఇమామ్, షేక్ యాకుబ్, షేక్ హయమత్ , షేక్ షాకీర్, షేక్ నజీర్, సయ్యద్ యాకుబ్, కరీమ్, ఖుర్షిద్, వాసుమల్ల సుందర్ రావు, వనమా చినబాబు, చిన్న పండు, తిరుపతి, యాటా నాని, యాదా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ స్కిల్ డెవలప్మెంట్ కి నల్లమల ప్రాంత వాసుల ఎంపిక

- మధ్యప్రదేశ్లో అన్నా వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో శిక్షణ

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామవాసులు గ్రీన్ స్కిల్ డెవలప్మెంట్ కి ఎంపికయ్యారు. వివరాల్లోకి వెళితే ఆటో పల్లి గ్రామానికి చెందిన ఆప్పిస్ సాయిబాబు మరియు సార్లపల్లి గ్రామానికి చెందిన శంభు సంతోష్ గ్రీన్ స్కిల్ డెవలప్మెంట్ కి ఎంపికైనట్లు తెలిపారు. మధ్యప్రదేశ్ లో పన్నా వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో అటవీ పర్యావరణ వాతావరణ భారత మంత్రిత్వ శాఖ వారు 40 రోజులపాటు బయోడైవర్సిటీ ఏకో టూరిజం, పర్యావరణ పరిరక్షణ మరియు గ్రామాల పునరావాసం, మార్కెటింగ్ తదితర అంశాలపై వీరికి శిక్షణ ఇవ్వనున్నట్లు నాగర్ కర్నూల్ డి ఎఫ్ ఓ తెలిపారు. అమ్రాబాద్ మండలం నల్లమల్ల ప్రాంతానికి చెందిన వారు గ్రీన్ స్కిల్ డెవలప్మెంట్ కి ఎంపికైనందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# స్మశాన వాటికలో అంత్యక్రియలకు సంబంధించిన కనీస సౌకర్యాలు కల్పించాలి

- అధికారులను ఆదేశించిన మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ పరిధిలోని స్మశాన వాటికల్లో అంత్యక్రియలకు సంబంధించిన మౌలిక వసతులకు ఇబ్బంది కలగకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం తన కార్యాలయ చాంబర్లో మున్సిపల్ కమిషనర్ మరియు కౌన్సిలర్లతో కలిసి కాటికపర్లతో సమావేశం అయ్యారు. స్మశాన వాటికల్లో విద్యుత్, తాగునీరు మరియు ప్రవారీ గోడ కి సంబంధించిన పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అంత్యక్రియలకు సంబంధించినటువంటి కార్యక్రమాలు ముగియగానే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళితోపాటు కౌన్సిలర్ మరియు ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇరప ఈశ్వరికి ఘన నివాళి అర్పించిన మడే పూర్ణిమ

- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ

మేకార్తి దినపత్రిక



ములుగు జిల్లా తాడ్వాయి మండలం బీరెల్లి రంగాపూర్ గ్రామం లో బుధవారం ఇరుపైశ్వరి దశదినకర్మ జరిగినది ఈ కార్యక్రమానికి వందలాది ఆదివాసి మహిళలు హాజరుకాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భర్త ఇరుప రామారావు కూడా గతంలో మరణించారని వారు ఉపాధ్యాయులుగా సేవలు అందించారని వారికి ఎప్పుడూ ఈశ్వరి తోడుగా ఉంటూ భర్తతోపాటు ఆదివాసి ప్రజలకు సేవ చేయడంలో మరియు భర్త వృత్తికి మరియు సమాజ సేవకు ఎప్పుడు తోడ్పడుతూ ఉండేదని ఆదివాసి మహిళలను తన భర్త సహాయంతో విద్యాబుద్ధులు నేర్చుకొని విద్యావంతులను చేయడంలో ఎంతో కృషి చేసిందని వీరి ద్వారా ఎంతోమంది మహిళలు వారి యొక్క కుటుంబాలను చక్కగా తీర్చిదిద్దుకున్నారని తమ తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలని ఈ సందర్భంగా కొనియాడుచు ఈశ్వర్ కి ఘన నివాళిని అర్పించారు.

# SWAM పథకం కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

- ప్రభుత్వ సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచన

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం లింగోటం గ్రామానికి చెందిన ఐదుగురు రైతులకు SWAM పథకం కింద రాయితీపై రోటవెటర్లు మంజూరు అయినట్లు కృష్ణయ్య, సర్పంచ్ జయప్రకాష్ తెలిపారు. బుధవారం రోజు ఈ యంత్రాలను రైతులకు అందజేశారు అదే విధంగా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆధునిక మంత్రాలతో సాగు ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణయ్య, లింగోటం సర్పంచ్ జయప్రకాష్, రైతులు జగదీష్, తిరుపతయ్య, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పడమటి నర్సాపురం గ్రామంలో పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ ను సందర్శించిన ఎంపీ ఓ తులసీరామ్

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండలంలోని పడమటి నర్సాపురం గ్రామంలోపోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగింది విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇతర మౌలిక సదుపాయాలు నాణ్యమైనవి అందించాలని తగుచూచనలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జూలూరుపాడుమండల ఎంపీవో, తులసిరామ్, గ్రామ సర్పంచ్ , హెచ్ డబ్ల్యు ఓ తార , పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నీటి సమస్య పరిష్కరించాలని గిరిజన మహిళల విన్నపం

**- దర్శనగడ్డ తాండలో తాగునీటి ఎద్దడి నివారించాలి**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని దర్శనగడ్డ తాండలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ తండాకి చెందిన గిరిజన మహిళలు గురువారం రోజు అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ మురళిని తన కార్యాలయంలో కలిశారు. ఎండాకాలం రావడంతో 60 కుటుంబాలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ మురళి త్వరలోనే తండాలో కొత్త బోర్ వేసి, ట్యాంక్ నిర్మించి నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ ఆవేదనను అర్థం చేసుకొని వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ కి తండావాసులు అభినందనలు తెలిపారు.



# అగ్ని ప్రమాదాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలి

**- ఫైర్ సేఫ్టీ అధికారి శంకర్ ఆధ్వర్యంలో అగ్నిమాపక విన్యాసాలు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫైర్ సేఫ్టీ అధికారి శంకర్ ఆధ్వర్యంలో అగ్నిమాపక విన్యాసాలు నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలోని ఇళ్లల్లో ప్రతి బెడ్ రూమ్ వద్ద స్మోక్ అలారమ్స్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా వంట చేసేటప్పుడు అజాగ్రత్తగా ఉండొద్దని సూచించారు. మండే వస్తువులను స్టవ్ కి దూరంగా ఉంచాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వంట పూర్తి అయిన వెంటనే గ్యాస్ ను బంద్ చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా అగ్నిప్రమాదాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే ఫైర్ స్టేషన్ వారికి సమాచారం అందివ్వాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం గోపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**- సమస్యలను అడిగి తెలుసుకున్న సిఐటియు జిల్లా నాయకులు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం మైలారం గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పని చేస్తున్నా కూలీలకు నీటి సదుపాయం మరియు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లేష్ మరియు సిఐటియు జిల్లా నాయకులు శంకర్ నాయక్, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# ధాన ధర్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మైక్ సెట్ ను అందజేత

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు దానధర్మచారిటబుల్ ట్రస్ట్ వారిని మా గుడి వద్ద ప్రతి మంగళవారం హనుమాన్ చాలీసా ప్రతి శనివారం సత్సంగ కార్యక్రమాలు ప్రతిరోజు పూజా కార్యక్రమాలు మా గుడి దగ్గర జరుపుకుంటున్నాము మా గుడికి ఎటువంటి మైక్ సెట్ లేదు కనుక దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు మా అభయ ఆంజనేయస్వామి దేవాలయానికి దాతల సహాయ సహకారాలతో మైక్ సెట్ ఇప్పిస్తారని ఆశిస్తూ వీడియో పోస్ట్ చేయడం జరిగింది ఆ వీడియోను చూసిన ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊటుకూరి వెంకట్ వడ్ల గూడెం అభయాంజనేయ స్వామి గుడి కమిటీ సభ్యులు కోరిన విధంగా మైండ్ సెట్ ఇచ్చిన ట్రస్ట్ జిల్లా ఇన్చార్జ్ గిద్దా కొండయ్య మరియు కమిటీ సభ్యులు బొంకూరి వీర వెంకయ్య ద్వారా వడ్లగూడెం గుడి కమిటీ సభ్యులకు మైక్ సెట్ అప్పగించడం జరిగింది

# బిసి సాధికారిక సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెంగని మనోహర్ నియామకం


బీసీ సాధికారిత సంఘం

నియామక పత్రం

నియామక పత్రం అందచేసినవారు

CELL: 9246336656

CELL: 8978011247

CELL: 9848971995

CELL: 9440763205

సమైక్యంగా పోరాడుదాం... సామాజిక న్యాయం సాధిద్దాం..!





మేకార్తి దినపత్రిక, మార్చ్ 12 ముస్తాబాద్

బీసీ సాధికారిక సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెంగని మనోహర్ ను నియామకం చేసిన బీసీ సాధికారిక సంగం రాష్ట్ర అధ్యక్షులు నతీ కొండా దేవయ్య ఎఎ సాధికారిక సంగం ఉత్తరా తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పోలాస నరేందర్ ఈ సందర్బంగా ఎఎ సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య గారికి ఉత్తరా తెలంగాణ జిల్లల అధ్యక్షులు పోలాస నరేందర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాలను ఏకం చేస్తూ బీసీ హక్కుల సాధనకు కృషి చేస్తానని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ఇచ్చినటువంటి బీసీ డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్ వెంటనే కల్పించాలని కోరారు ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చెప్పిన విధంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని చెప్పారు సుమారు 136 కులాల బీసీ బిడ్డలందరినీ ఏకం చేస్తూ బీసీల అభ్యున్నతి కోసం బీసీ హక్కుల కోసం పోరాటం చేస్తామని అట్లాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలనుబి 42% రిజర్వేషన్ అమలు చేశాకనే ఎలక్షన్లకు పోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు లేనట్టయితే ఖచ్చితంగా బీసీ బిడ్డలను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు

# వాట్సాప్ గ్రూపులో అనుచిత పోస్టులు పంపితే కఠిన చర్యలు

**- ముస్తాబాద్ ఎస్సై చిందం గణేష్**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 12 ముస్తాబాద్

సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత కక్షలు, రాజకీయ విమర్శలు, ప్రచురిస్తే కఠిన చర్యలు తప్పవని ముస్తాబాద్ ఎస్సై గణేష్ హెచ్చరించారు. ఇటీవల కాలంలో గ్రామాలలో జరిగిన కొన్ని సంఘటన నేపథ్యంలో,గ్రామాల వాట్సాప్ గ్రూప్ లో,వ్యక్తిగత సమస్యలు,పగలు,పట్టింపులు, ఆరోపణలు అలాగే రాజకీయ మరియు మతపరమైన చర్చ చేయవద్దని ప్రజలకు సూచించారు. ఇటువంటి సందేశాలు,అపార్థాలు,వివాదాలు మరియు శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందన్నారు. గ్రూప్ అడ్మిన్ లు, ప్రతి సందేశాన్ని నిచితంగా పరిశీలించాలన్నారు. ఎవరైనా వివాదాస్పద సందేశాలు పంపితే వెంటనే తొలగించాలన్నారు. వివాదాస్పద సందేశాలు పంపితే అడ్మిన్ లదె బాధ్యత అన్నారు. ప్రజలందరూ సోషల్ మీడియా ను బాధ్యత గా ఉపయోగించి గ్రామాలలో శాంతి, సామరస్యాన్ని కాపాడాలని ఎస్సై కోరారు.




# అచ్చంపేట పట్టణంలో త్రాచుపాము పట్టివేత

**- స్నేక్ క్యాచర్ సుమన్ సేవలకు ప్రశంసలు**

మేకార్తి దినపత్రిక



అచ్చంపేట పట్టణంలోని 10వ వార్డు వెంకటేశ్వర కాలనీలో బుధవారం జర్నలిస్ట్ రాములు నాయక్ ఇంట్లోకి త్రాచుపాము ప్రవేశించడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. గమనించిన యజమాని వెంటనే స్నేక్ క్యాచర్ కి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న స్నేక్ క్యాచర్ సుమన్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని అత్యంత నైపుణ్యంతో త్రాచుపామును సురక్షితంగా పట్టుకున్నారు. అనంతరం పామును అటవీ ప్రాంతానికి తరలించి విడిచిపెట్టారు. సుమన్ ఒకవైపు జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తూ, మరోవైపు స్వచ్ఛందంగా ప్రజలను పాము కాటు ప్రమాదాల నుంచి రక్షిస్తూ సేవలందిస్తున్నారు. పాములు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని, వీటిని చంపకుండా అడవిలో వదిలివేయాలని సుమన్ కోరారు. సమయానికి ఆయన చేసిన చర్య వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని కాలనీవాసులు తెలిపారు. ప్రభుత్వ బాధ్యతలతో పాటు సమాజ సేవను సమర్థంగా నిర్వహిస్తున్న సుమన్‌ను స్థానికులు అభినందిస్తూ, ఆయన సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

# టైగర్ సఫారీ సందర్శకులకు కనిపించిన పెద్దపులి

**- నల్లమల అభయ అరణ్యంలో కనువిందు చేస్తున్న జంతుజాలం**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలవబడే నల్లమల అడవుల్లో ఉన్న జీవరాశులను మరియు ప్రకృతి అందాలను వీక్షించడానికి తెలంగాణ టూరిజం అటవీశాఖ వారు ఏర్పాటు చేసిన టైగర్ సఫారీ కి బుధవారం ఉదయం గుండం ప్రాంతంలో పెద్దపులి కనిపించి సందర్శకులకు కనువిందు చేసింది. ప్రకృతి అందాలను వీక్షించడానికి వచ్చిన వారికి పెద్దపులి కనిపించడంతో పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పర్యాటకుల కోసం అప్పాపూర్ చౌరస్తా దగ్గర మహిళలకు బాత్రూమ్స్ సదుపాయం, మంచినీటి సదుపాయం మరియు వేయిటింగ్ హాల్ సౌకర్యం కల్పించాలని సందర్శకులు అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు. సందర్శకులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తే తెలంగాణ టూరిజన్నీ మరింత అభివృద్ధి చేయవచ్చు అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# సిద్ధపూర్ గ్రామంలో 'మహిళా శక్తి' భవనానికి భూమి పూజ: పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

మేకార్తి దినపత్రిక

ఝరాసంగం మండలం సిద్ధపూర్ గ్రామాల్లో మహిళల సాధికారతకు మరియు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, నేడు సిద్ధపూర్ గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణానికి అత్యంత వైభవంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పాటు గ్రామంలో నీటి ఎద్దడిని నివారించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన బోరు బావి పూజా కార్యక్రమం కూడా శాస్త్రోక్తంగా జరిగింది.?ఈ కార్యక్రమానికి ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతరావు పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై, భూమి పూజలో పాల్గొన్నారు. వారితో పాటు మాజీ ఎంపిటిసి ఆఫీస్ , సిద్ధపూర్ గ్రామ సర్పంచ్ మరియు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా హనుమంతరావు పాటిల్



మాట్లాడుతూ.. "మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ మహిళా శక్తి భవనం గ్రామంలోని మహిళలందరికీ ఒక వేదికగా మారుతుందని, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఇది దోహదపడుతుందని" పేర్కొన్నారు. అలాగే, కొత్త బోరు బావి ఏర్పాటుతో గ్రామస్థులకు తాగునీటి సమస్య తీరనుందని వారు హర్షం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com